# విదేశీనిపుణుడూ - కుటుంబనియంత్రణ



అదొక మహాసామ్రాజ్యం. అందులో ఎన్నో పిల్లరాజ్యాలు. సర్వప్రజలూ సిరిసంపదలతో వర్ధిల్లుతున్నారు. దశాబ్దాలు గడిచిపోయాయి. ఒక వేళ మహారాష్ట్రాన ఒక పెద్దమనిషికి ఒక బుద్ధిపుట్టింది 'పిలకలవాళ్ళమంతా కలిసి ఒకచోట వుండాలి' అన్నాడు క్రమక్రమంగా అది పెదదుమారం అయ్యింది

మహాసామ్రాజ్యం పిలకలవాళ్ళకూ అపిలకేయులకూ పంచబడింది పిలకరాజ్యాలటూ అపిలక రాజ్యాలటూ

కొంతకాలం గడిచింది. మళ్ళీ ఇంకో నాయకుడు బయలుదేరాడు. "అయ్యా పంచలు కట్టుకునేవాళ్లూ సూట్లు వేసుకునే వాళ్ళూ ఎలా కలిసివుంటారు విభజన కావాలి" అన్నాడు. మళ్ళీ దుమారం చెలరేగింది. సూట్లవాళ్ళరాజ్యం వేరూ, పంచలవాళ్ళరాజ్యం వేరూ. తర్వాత మళ్ళీ చుట్టలు సిగరెట్లు బీడీలు కాల్చే వాళ్లు "ధూమస్థాన్" కావాలన్నారు. "ధూమస్థాన్" "అధూమస్థాన్లు" కూడా వచ్చాయి మహాసామ్రాజ్యం పిల్ల పిల్ల పిల్ల రాజ్యాలు అయింది. ఇంతకాలం పురుషులతోపాటు వాళ్ళ కుటుంబాలు కలిసివుండేవి. కాని ఒక నారీమణి ఒక రోజు లేచి "పురుషులతో మనం కలిసి వుండకూడదు తిరగబడండి, పోట్లాడండి" అని స్త్రీలకు పిలుపుఇచ్చింది ఈఉద్యమం తారస్థాయికివచ్చి పిల్లపిల్ల పిల్లరాజ్యాలు మళ్ళీ విభజింపబడ్డాయి స్త్రీలువేరయ్యారు పురుషులువేరయ్యారు.

జనాభా పెరుగుదల ఆగిపోయింది ఇంతలో ఈ చిన్న రాజ్యాలూ చూడ్డానికి ఒకవిదేశీ నిపుణుడు వచ్చాడు "ఈ మహా సామ్రాజ్యంలో ఎన్నో ముక్కలు వున్నాయి. ఇక్కడ కుటుంబనియంత్రణ అసలు జరుపుతున్న పద్ధతి బావుంది స్త్రీలూ, పురుషులూ నిండు హృదయంతో వేరైపోయి సంతానోత్పత్తి మానేశారు." అని కితాబు ఇచ్చాడు! ✲

"గోపశ్రీ"